సీఎం సభను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్ బాబు

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

పెద్దపల్లి, డిసెంబర్ 3(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది ప్రజా పాలనను పురస్కరించుకొని పెద్దపల్లిలో బుధవారం నిర్వహించనున్న నిరుద్యోగ విజయోత్సవ సభను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు విజయవంతం చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. మంగళవారం పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, డీసీసీ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావులతో కలిసి ఆయన మాట్లాడారు. తొలిసారిగా జిల్లాకు ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న సభకు ప్రజలు పెద్దసంఖ్యలో తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం సర్వేకు సంబంధించి సీఎం నిధుల విడుదల చేయనున్నట్లు తెలిపారు. అలాగే పెద్దపల్లి బస్ డిపో ఏర్పాటు, బైపాస్ రోడ్డు నిర్మాణం, రామగుండం, మంథనిలో ఆర్‌అండ్‌బీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు, రూ. 5కోట్లతో స్వశక్తి మహిళా ప్రాంగణ నిర్మాణం, అంతర్గాం, మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి, మంథని మండలం పోతారంలో మూడు 33కేవీ సబ్ స్టేషన్లు, బండల వాగు ప్రాజెక్టు కోసం సబ్ స్టేషన్, పెద్దపల్లి, రామగుండం, మంథని, సుల్తానాబాద్ మున్సిపల్‌లలో రూ. 51 కోట్లతో వివిధ పనులు, ఓదెల మండలం రూపునారాయణపేట వద్ద హై లెవెల్ వంతెన నిర్మాణానికి రూ. 80కోట్లు, మంథనిలో పలు బైపాస్ రోడ్ల నిర్మాణం, మంథని సీహెచ్‌సీని 100పడకలుగా, గుంజపడుగులో 30 పడకలతో దవాఖాన, పెద్దపల్లిలోని జిల్లా దవాఖానను 50పడకల నుంచి 150 పడకలుగా అప్‌గ్రేడ్ పనులు, ఎలిగేడులో క్రొత్త పోలీసు స్టేషన్, పెద్దపల్లిలో మహిళా, రూరల్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పనులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. నూతనంగా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నట్లు వివరించారు.

సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన ఐజీ

పెద్దపల్లి, డిసెంబర్ 3: జిల్లాలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో నిరుద్యోగ విజయోత్సవ సభ ఏర్పాట్లను మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి సభా ప్రాంగణాన్ని మంగళవారం పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు, వేదిక నిర్వహణ, వీఐపీ ప్రాంతాలపై సమీక్షించి పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ రామగుండం సీపీ శ్రీనివాస్, పెద్దపల్లి డీసీపీ చేతన, రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్, మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మంచిర్యాల డీసీపీ భాస్కర్, కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాస్, ఏసీపీలు ఉన్నారు.

భద్రతపై సూచనలు చేస్తున్న ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి

నమస్తే తెలంగాణ
CLASSIFIED
CHANGE OF NAME
★Erpula Jayaprada D/o. Erpula Yellaiah, (before marriage) H.No: 2-6-24, Sanjeevaiah Nagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla. my Name was changed to DASARI SANJANA, W/o. DASARI PRAVEEN KUMAR (after marriage) NTK-000
★Manchala Vidya D/o. Manchala Anjaiah (before marriage) H.No: 12-10-98, Pragathi nagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla. my Name was changed to CHIDURA LAVANYA, W/o. RAM PRASAD (after marriage) NTK-0000
★Guguloth Gadhar S/o. Vittal, my wife Name Guguloth Padma (old name) H.No: 5-116/5, Badi Thanda, mandal Rudrangi, Rajanna Sircilla Dist. my wife Name was changed to GUGULOTH RAJITHA New Name) NTK-0000
BUSINESS OFFER
★బియ్యం, ధాన్యం, పప్పు టన్నులు టన్నులు కొంటాం. మాది అతి పెద్ద రైస్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్. ధాన్యం, రైస్ వ్యాపారస్తులు & ఆల్ ఫుడ్ ఐటమ్స్ అమ్మేవారు, రైస్ మిల్లర్లు, మీడియేటర్స్, ఈ బిజినెస్‌లో పెట్టుబడి పెట్టే పార్టనర్స్ డైరెక్ట్: 8008251356. NT-339341-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతి

మంథని, డిసెంబర్ 3: ప్రకృతిలో కంటి కనిపించే ప్రతీ అంశాన్ని భగవంతుని స్వరూపంగా భావిస్తూ.. ఆధ్యాత్మిక చింతనతో అందరూ ముందుకు సాగితే సమాజంలో శాంతి విరాజిల్లుతుందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కోడూరి పద్మావతి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతికి చెందిన పద్మావతి తన వద్ద ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో శిక్షణ పొందుతున్న వందలాది శిష్య బృందంతో స్థానిక శ్రీమహాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో జగద్గురు శ్రీఆదిశంకరాచార్య విరచిత శివానందలహరి, సౌందర్యలహరి, లలితా పారాయణం చేశారు. మంథని శ్రీ మహాలక్ష్మి లలితా పారాయణ భక్తబృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఇలాంటి పారాయణాలను నిత్యం ఇళ్లలో, ఆలయాలలో సామూహికంగా పఠించడం ద్వారా అందరిలో ఆధ్యాత్మిక భావన పెంపొందుతుందన్నారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న వారితో పాటు నూతనంగా శిక్షణ పొందేలా పలువురిని ప్రోత్సహించాలన్నారు. అంతకుముందు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. అర్చకుడు మారుపాక ప్రశాంత్‌శర్మ ద్వారా అమ్మవారి ఆశీర్వచనం తీసుకున్నారు.

గోదావరిఖనిలో స్వచ్ఛందంగా దుకాణాలు బంద్ చేసిన వ్యాపారులు

బైక్ ర్యాలీని అడ్డుకుంటున్నపోలీసులతో వాదన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చందర్

బజార్ బంద్ సక్సెస్

- చిరు వ్యాపారులకు అండగా బీఆర్ఎస్
- వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలి
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, డిసెంబర్ 3: చిరు వ్యాపారులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. రోడ్డు వెడల్పు పేరిట చిరు వ్యాపారుల షాపులను కూల్చివేస్తున్నారని, వారికి ప్రత్యామ్నాయం చూపాలని, పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కోరుకంటి చందర్ మంగళవారం గోదావరిఖని, ఎన్టీపీసీలో ఇచ్చిన బజార్ బంద్ విజయవంతమైంది వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసి వేసి బంద్‌కు మద్దతు తెలిపారు. కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు గోదావరిఖనిలో బైక్ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడారు. నియోజకవర్గంలో నిర్బంధ పాలనతో ప్రజలు భయాందోళనలో బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి, సుందరీకరణ పేరిట 50 ఏళ్లుగా ఉంటున్న చిరు వ్యాపారుల దుకాణాలను నిరకుశంగా కూల్చి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ మార్కెట్, ఎన్టీపీసీలో చిరువ్యాపారుల దుకాణాలను కూల్చివేశారని మండపడ్డారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు నారాయణదాసు మారుతి, అచ్చె వేణు, చల్లా రవీందర్‌రెడ్డి, బొడ్డుపల్లి శ్రీనివాస్, సట్టు శ్రీనివాస్, బొబ్బలి సతీశ్, ఆర్మనపల్లి శ్రీనివాస్, జక్కుల తిరుపతి, కుడుదుల శ్రీనివాస్, జడ్సన్, సారయ్య, కోడి రామకృష్ణ, వెంకన్న, ఆవునూరి వెంకటేశ్ ఉన్నారు.

పోలీసు అదుపులో బీఆర్ఎస్ కార్పొరేటర్లు

బజార్‌బంద్‌కు మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, నాయకులు రాము, వేణును ఎన్టీపీసీ పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్టేషన్‌కు తరలించారు. బజార్‌బంద్‌ను విఫలం చేయడానికి పాలకులు పోలీసులతో కుట్రపన్నినట్లు కార్పొరేటర్లు పేర్కొన్నారు.

సర్కారు దవాఖానల అప్‌గ్రేడ్

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

పెద్దపల్లి, డిసెంబర్3(నమస్తే తెలంగాణ): జిల్లాలోని పెద్దపల్లి, మంథని దవాఖానలను అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. పెద్దపల్లి జిల్లా దవాఖానను 50 నుంచి 100 పడకలకు, మంథని దవాఖానను 30 నుంచి 50 పడకలకు అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ప్రకటించింది. అలాగే మంథని మండలం గుంజపడుగులో నూతన పీహెచ్‌సీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా దవాఖానలో 50 నుంచి 100 బెడ్స్ పెంచడానికి రూ. 51 కోట్లు, మంథని దవాఖానను 30 నుంచి 50 బెడ్స్ పెంపునకు రూ. 22 కోట్లు మంజూరు చేస్తూ జీవోలు జారీ చేసింది. గుంజపడుగులో పీహెచ్‌సీ భవన నిర్మాణానికి రూ. 2.45 కోట్లు కేటాయించింది. పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ. 82 కోట్లు మంజూరు చేసింది.

సీఎం పర్యటనకు సహకరించాలి

- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు
- రామగుండం సీపీ శ్రీనివాస్

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 3: పెద్దపల్లిలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి సభ నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. సీఎం పర్యటనతో సామాన్య ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా ట్రాఫిక్ డైవర్షన్‌పై పోలీసులకు సూచనలు ఇచ్చామని ప్రజలు సహకరించాలని కోరారు. ఉదయం 10 నుంచి సీఎం పర్యటన ముగింపు వరకు ట్రాఫిక్‌ను డైవర్షన్ చేస్తున్నట్లు సీపీ వివరించారు. రామగుండం నుంచి కరీంనగర్ వచ్చే వాహనాలు ధర్మారం ఎక్స్‌రోడ్(బసంత్‌నగర్) ద్వారా కుక్కలగూడూరు, రాజారాంపల్లి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్‌కు మళ్లింపు, మంథని నుంచి వచ్చే భారీ వాహనాలు అప్పన్నపేట, ధర్మారం ఎక్స్‌రోడ్ ద్వారా కుక్కలగూడూరు, రాజారాంపల్లి ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్‌కు, అలాగే మంథని నుంచి నాలుగు చక్రాల వాహనాలు అప్పన్నపేట నుంచి ఎడమవైపు తీసుకొని బొంపల్లి, దొంగతుర్తి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్‌వైపు వెళ్లాలని సూచించారు. కరీంనగర్ నుంచి రామగుండం, మంథని వచ్చే భారీ వాహనాలు ముగ్ధంపూర్ ఎక్స్‌రోడ్ నుంచి కరీంనగర్ లక్షెట్టిపేట రోడ్డు ద్వారా చొప్పదండి, ధర్మారం, రాజారాంపల్లి వద్ద కుడివైపు తీసుకొని కుక్కల గూడూర్, ధర్మారం ఎక్స్‌రోడ్ ద్వారా రాజీవ్ రహదారి నుంచి రామగుండం, మంథని వైపు, అలాగే నాలుగు చక్రాల వాహనాలు సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ ఎక్స్‌రోడ్ నుంచి కొదురుపాక, నిమ్మనపల్లి, పెద్దపల్లి సాగర్‌రోడ్, జూనియర్ కళాశాల రోడ్, అయ్యప్ప జంక్షన్ ద్వారా రామగుండం, మంథని వైపు వెళ్లాలని సీపీ సూచించారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

సుల్తానాబాద్ రూరల్, డిసెంబర్ 3: ఆయిల్ పామ్ సాగుపై కాట్నపల్లి రైతు వేదికలో రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఏ కాంతారావు మాట్లాడారు. కార్యక్రమంలో ఏవో డేవిడ్ రాజు, సీఈవో కేశవరావు, ఏఈవోలు పద్మ, స్వప్న, సౌమ్య, రాజు, ప్రశాంత్, రవి తేజ, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్, రైతులు ఉన్నారు.

రామగుండం కార్పొరేషన్‌లో అర్బన్ డే



మహిళా సంఘాల సభ్యలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

కోల్‌సిటీ, డిసెంబర్ 3: రామగుండంలో కొత్త విద్యుత్ ప్రాజెక్టులతో అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణలో మంగళవారం అర్బన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రామగుండంకు పూర్వవైభవం తీసుకవచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న 800 మెగావాట్ల ప్రాజెక్టుతో స్వశక్తి మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేయించనున్నట్లు తెలిపారు. పాత క్వార్టర్లను తొలగించి షాపింగ్ కాంప్లెక్సులు నిర్మించి తక్కువ అద్దెతో చిరు వ్యాపారులకు ఇప్పించే ప్రయత్నం చేస్తుంటే గిట్టనివారు రాద్దాంతం చేస్తున్నారని మండిపడ్డారు. రోడ్ల విస్తరణలో ఏ ఒక్కరికి నష్టం కలుగనివ్వబోమని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 44 స్వశక్తి సంఘాలకు స్త్రీ నిధి ద్వారా మంజూరైన రూ.5.10 కోట్ల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మహిళా సమాఖ్యలకు 45 టాబ్‌లు అందజేశారు. 14 మంది ఉత్తమ పారిశుధ్య కార్మికులను సత్కరించారు. పారిశుధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ కిట్లు పంపిణీ చేశారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా మెగా వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వివిధ స్థాళ్లను ఎమ్మెల్యే, మేయర్ అనిల్ కుమార్ తిలకించి అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, కొలిపాక సుజాత, ఎండీ ముస్తఫా, బొంతల రాజేశ్, రాజ్‌కుమార్, మున్సిపల్, వివిధ బ్యాంకుల అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్ష చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

సీఎం సభను అడ్డుకుంటాం..

- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ కనకం గణేశ్ మహారాజ్

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 3: పెద్దపల్లిలో బుధవారం నిర్వహించనున్న సీఎం రేవంత్ రెడ్డి సభను అడ్డుకుంటామని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ కనకం గణేశ్‌మహారాజ్ హెచ్చరించారు. స్థానిక బస్టాండ్ వద్ద మంగళవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో 90శాతం మంది నిరుపేద బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలున్నాయన్నారు. అందరికీ ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమిలేని పేదలకు భూమి, ఏదలకు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తు రిలే దీక్షలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే సీఎం సభను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇక్కడ నాయకులు ఆవునూరి సతీశ్, మాతంగి రేవంత్, క్యాదాసి రమేశ్, కుక్క అవినాశ్, ఆషాడం ముఖేశ్, నగేశ్, విక్రమ్ పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



ఓదెల: హాస్టల్‌లో వంటలు పరిశీలిస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

ఓదెల, డిసెంబర్ 3: ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్వీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓదెలలోని కేజీబీవీ, మోడల్‌స్కూల్, బీసీ హాస్టల్‌ను బీఆర్ఎస్వీ నాయకులు మంగళవారం సందర్శించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కొయ్యడ సతీశ్‌గౌడ్, నాయకులు చుక్క శ్రీనివాస్, మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్, తీర్థాల కుమార్, బొంగోని వెంకటేశ్, కందిమల్లేశ్, జీల రాజు, రాజ్‌కుమార్, మార్క రమేశ్, ఉప్పు శివ, బాలసాని సురేశ్, లవన్ ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్ 3: కాల్వశ్రీరాంపూర్‌లోని కేజీబీవీ వసతి గృహాన్ని మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ మంగళవారం పరిశీలించారు. ఇక్కడ నీటి వసతిలేదని, కోతుల బెడద ఎక్కువగా ఉందన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు విన్న మాజీ ఎంపీపీ నీటి సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కొయ్యడ సతీశ్‌గౌడ్, గురుకుల బాట ఇన్‌చార్జి చుక్క శ్రీనివాస్, నాయకులు నిదానపురం దేవయ్య, ఉప్పు శివ, ధర్మల రవి, శ్రీకాంత్ ఉన్నారు.

యువతి వివాహానికి సాయం

నగదు అందజేస్తున్న నర్సింహంయాదవ్

జూలపల్లి, డిసెంబర్ 3 : నిరుపేద కుటుంబానికి చెందిన యువతి వివాహానికి సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు దారబోయిన నరసింహంయాదవ్ ఆర్థిక సాయం అందించారు. జూలపల్లికి చెందిన తమ్మడవేని బొందవ్వ కూతురు రజితకు వంగరకు చెందిన మర్రి దేవరాజ్‌తో పెండ్లి కుదిరింది. ఈ క్రమంలో నరసింహంయాదవ్ మంగళవారం రజితను ఆశీర్వదించి రూ. 10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు, యాదవ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ నాయకులు కొమ్మ పోశాలు, బండి స్వామి, నాడెం శ్రీధర్, వేంసాని కొమురయ్య, కూసి రాజయ్య, మల్లెత్తుల సంతోశ్, నర్సయ్య, కొమురయ్య, రమేశ్ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు క్రెడిట్ గ్యారంటీ

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అధికారులు

కోల్‌సిటీ, డిసెంబర్ 3: ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి నిమిత్తం పరిశ్రమల స్థాపనకు క్రెడిట్ గ్యారంటీ స్కీం (సీజీటీఎంఎస్ఈ) ను కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిందని ముంబై సెంట్రల్ బ్రాంచి ఏజీఎం ఎంఎస్ఆర్‌కే మూర్తి తెలిపారు. గోదావరిఖనిలోని రెడ్డి ఫంక్షన్ హాలులో మంగళవారం సీజీటీఎంఎస్ఈ, ఎంఎస్ఎంఈపై ఎస్సీ,ఎస్టీలకు నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. మంత్రిత్వ శాఖ, స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం స్థాపించిన ట్రస్టు-2000లో రుణ మొత్తంలో 75 నుంచి 85 శాతం కవర్ చేస్తూ సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు రుణాలు అందించే ఆర్థిక సంస్థలకు క్రెడిట్ గ్యారంటీలు అందిస్తుందని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూనివర్సల్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ జిల్లా బాధ్యులు మస్తాన్ ఖాన్ అధ్యక్షత వహించగా, ఎస్ఎస్ఎంఈ డిప్యూటీ డైరెక్టర్ దశరథ్, యూనియన్ బ్యాంకు ఎల్‌డీఎం వెంకటేశ్, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, న్యాయవాది వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ శంకర్ నాయక్, 200 మంది నిరుద్యోగులు పాల్గొన్నారు.

బాక్సింగ్ పోటీల్లో పతకాలు

ఓదెల,డిసెంబర్ 3: కనగర్తి పాఠశాల విద్యార్థులు ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో మూడు విభాగాల్లో పతకాలు సాధించినట్లు హెచ్ఎం రమేశ్ తెలిపారు. దొడ్డి కీర్తన, వేల్పుల అక్షత, వేల్పుల అక్షయ పతకాలు సాధించాలని పేర్కొన్నారు. అక్షత, అక్షయ ఇద్దరు అక్కాచెల్లెళ్లు కావడం విశేషం. ఒకే ఇంట్లో ఇద్దరు అమ్మాయిలకు రాష్ట్ర స్థాయిల్లో పతకాలు రావడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో రమేశ్ వారిని అభినందించారు.

నేడు రైల్వేలో గుర్తింపు సంఘం ఎన్నికలు ప్రారంభం

రామగుండంలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్

జ్యోతినగర్(రామగుండం), డిసెంబర్ 3: ఐదేళ్ల కాలపరిమితికి గాను దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల గుర్తింపు సంఘం ఎన్నికల పోలింగ్ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 4,5,6 తేదీల్లో బ్యాలెట్ పద్ధతిన జరిగే పోలింగ్‌లో రామగుండం బ్రాంచీ పరిధిలోని రామగుండంతో పాటు కరీంనగర్, మంచిర్యాల, పెద్దపల్లి ఏరియాల్లో మొత్తం 1,639మంది రైల్వే ఉద్యోగ ఓటర్లు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ గుర్తింపు సంఘం ఎన్నికల పోటీ బరిలో దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘ్ (డీఎంఆర్‌కేఎస్), ఇండియన్ రైల్వే మజ్దూర్ యూనియన్ (ఐఆర్ఎంయూ), రేల్ మజ్దూర్ యూనియన్(ఆర్ఎంయూ), సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్(ఎస్‌సీఆర్ఈఎస్), సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్(ఎస్‌సీఆర్ఎంయూ) బరిలో నిలిచాయి.

రామగుండం బ్రాంచీలో 1,639 ఓట్లు

రైల్వే గుర్తింపు సంఘం ఎన్నికల్లో రామగుండం రైల్వే బ్రాంచీ పరిధిలో మొత్తం 1,639 ఓట్లు ఉన్నాయి. రామగుండం బూత్‌లో 712 ఓట్లు, మంచిర్యాల లో 225 ఓట్లు, పెద్దపల్లిలో 390, కరీంనగర్‌లో 312 మంది చొప్పున రైల్వే ఉద్యోగుల ఓట్లు ఉన్నాయి. వీరు మూడు రోజుల పాటు ఆయా పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కును ఉదయం 8 నుంచి సాయంత్రం 5గంటల వరకు వినియోగించుకుంటారు. రామగుండం రైల్వేస్టేషన్‌లోని రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో జరిగే ఎన్నికల పోలింగ్‌కు దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ బ్రాంచీ స్థాయి ఆరుగురు రైల్వే ఉన్నతాధికారులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించనున్నారు.

తొటి మిత్రుల ఔదార్యం..

సతీశ్ భార్యకు పిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను ఇస్తున్న మిత్రులు

మంథని రూరల్, డిసెంబర్3: కన్నాల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు ఆరెల్లి సతీశ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సతీశ్ కుటుంబానికి అదే గ్రామానికి చెందిన అతని మిత్రులు రూ. 21వేలు, తోటి డ్రైవర్లు రూ. 50వేలు సేకరించి సతీశ్ కూతురు నిత్యశ్రీ కి బుధవారం మంథని పోస్ట్ ఆఫీస్‌లో మొత్తం రూ. 71 వేలు ఫిక్స్ డిపాజిట్ చేశారు. పెద్దపెల్లి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముసుకుల సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుడిసె గట్టయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి తోకల మల్లేశ్ కలిసి డిపాజిట్ చేసిన పత్రాలను సతీష్ భార్య నందినికి అందజేశారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధి పనులపై సీఎం ప్రకటన చేయాలి

మంథని, డిసెంబర్ 3: మంథని నియోజకవర్గ అభివృద్ధి పనులపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంథనిలో మంగళవారం వారు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పోరాటం చేయలేదన్నారు. పెద్దపల్లి జిల్లాకు మొట్ట మొదటి సారిగా వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి మంథని నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రకటన చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాం డ్ చేశారు. కాంగ్రెస్ ఎన్ని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మంథని నియోజకవర్గానికి 100పడకల సూపర్ స్పెషాలిటీ దవాఖానను మంజూరు చేయాలని, బీఈడీ, పీజీ కాలేజీ ఏ